18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
19 మార్చి 2025 | బుధవారం | పేజీలు : 10


## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 18): తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మర్యాదపూర్వకం గా కలిసి పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు.

# ఎండుతున్న పంటలు..
# మండుతున్న గుండెలు...

- పశువులకు మేతగా మారిన... పొట్ట కొచ్చిన వరి పంట
- మెట్ట ప్రాంతంలో అడుగంటిన భూగర్భ జలాలు
- నీరందక నెర్రెలు వారుతున్న పొలాలు
- బోరు బావులపై ఆధారపడి వరి సాగు చేసిన రైతుల పరిస్థితి
- ఆగమ్య గోచారం చౌడాపూర్ మండల రైతుల కన్నీటి వ్యధ



పొలాన్ని పశువులు మేస్తున్న దృశ్యం

చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 18): ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటలు కండ్ల ముందే ఎండుతుంటే రైతులు కన్నీటి పర్యంతమవుతు న్నారు.సాగునీరు లేక దిక్కుతోచని స్థితిలో రైతు లు కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం వరి పంటలకు సంబంధిం చిన పరిహారం ఊసే ఎత్తడం లేదు. మరోవైపు నెల రోజుల్లో చేతికొ చ్చే దశలో ఉన్న వరి పంటలు ఎండిపోతున్నాయి. ఇక ఆశలు పూర్తిగా వదిలేసుకున్న కొందరు రైతులు ఎండిపోయిన పంట లను గేదెలు,ఆవులు, మేకలు, గొర్రెలకు మేతగా అందిస్తున్నారు. ఇంకా మే నెల రాక ముందే ఎండలు క్రమంగా ముదురుతున్నాయి. మిగతా 3లో



రాజీవ్ యువ వికాసం పథకం గురించి మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

## రాజీవ్ యువ వికాసంతో నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు

### డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 18): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామి లను తూచా తప్పక అమలుచేస్తున్నదని డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యు వకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో 6వేల కోట్ల రూపా యలతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథ కానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన వెల్లడించారు. కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వ యం ఉపాధి కింద అర్హులైన నిరుద్యోగ యువతీ, యువ కులకు ఈ పథకం ప్రయోజనం చేకూరాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమన్నారు. మిగతా 3లో



## భవానీ కాలనీ అభివృద్ధి కోసం చర్యలు ప్రారంభించిన హైడ్రా

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 18): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని భవానీకాలనీ వాసులు పార్కు స్థలం, టెంపుల్ స్థలం, వాటర్ ట్యాంకు స్థలాన్ని పరిరక్షించాలనే అభ్యర్థనను గత సోమవారం ప్రజా వాణి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలిపారు. కాలనీవాసులు ఆయా స్థలాల పై అక్రమ ఆక్రమణలు జరుగుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేప థ్యంలో హైడ్రా టీం మంగళవారం కాలనీని సందర్శించి, ఆయా స్థలాల స్థితిని పరిశీలించారు. స్థల పరిమితులు, భూ స్వామ్య వివరాలు, భవిష్యత్‌లో ఈ స్థలాలను అభివృద్ధి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రాథమిక అధ్యయ నం ప్రారంభించారు. హైడ్రా టీం అధికారుల అభిప్రాయం ప్రకారం పార్కు స్థలం టెంపుల్ స్థలం, వాటర్ ట్యాంకు స్థలాలను పరిరక్షించేందుకు తగిన భద్రతా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్రమ నిర్మాణాలు ఎదురై తే వెంటనే నివారించేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు. కాలనీవా సులు హైడ్రాటీం చర్యలపై హర్షం వ్యక్తం చేశారు. కాలనీ అభివృద్ధికి సహకరి ంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజల సమగ్ర సహకారం, హైడ్రా అధికారుల చర్యలు భవిష్యత్‌లో కాలనీ అభివృద్ధికి దోహదపడుతా యన్నారు. ఈ కార్యక్రమంలో హైడ్రా ఇన్‌స్పెక్టర్ తిరుమలేష్, కాలనీవాసులు అశోక్, శ్రీనివాస్, మహేష్, పరిమల రాజ్, రవి బొల్ల, నాగేశ్వర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మనోజ్, వినోద్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీలతో ఆడుకోవద్దని హెచ్చరిక

## ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 18): షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ), గిరిజనుల (ఎస్టీ) అభివృద్ధి కి సంబంధించి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోం దని, సబ్సిడీ రుణాల పంపిణీపై నిర్లక్ష్యం వల్ల లబ్దిదా రులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయని షెడ్యూల్ కులాల జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవా రం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన సమీక్షా మిగతా 3లో

# దోమలు బాబోయ్.. దోమలు

- రక్తం పీల్చేస్తున్నాయి
- తూతూమంత్రంగా నివారణ చర్యలు
- దోమల ఉత్పత్తి కేంద్రాలుగా ఖాళీ స్థలాలు
- చెరువులను తలపిస్తున్న ఖాళీ స్థలాలు
- తూతూమంత్రంగా డ్రైడే ఫ్రైడే
- ఫలితం ఇవ్వని ఫాగింగ్
- కంటినిండా నిద్ర కరువు

3 లో

మేడ్చల్ పురపాలక సంఘం కార్యాలయం



# శంకర్పల్లి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ గా కాశెట్టి చంద్రమోహన్







శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చి 18)...... రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం రోజున శంకర్పల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్ పర్సన్ గా గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ గా కాశెట్టి చంద్రమోహన్ మరియు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ పాలకవర్గం కూడా రైతుల కోసం కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ ర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రమోహన్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. తమకు అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే యాదయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు సుశీల, సుధాకర్ రెడ్డి, యాదిరెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రశాంత్, శ్రీహరి, మల్లేశం, సర్తాజ్, కిషన్, చంద్రశేఖర్ రెడ్డి, సంతోష్, రవీందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, నాయకులు ప్రకాష్, గోపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, గోపాల్, పాండురంగారెడ్డి, రాజశేఖర్ రెడ్డి , శంకర్పల్లి మార్కెట్ కార్యదర్శి ఐశ్వర్య లక్ష్మి, జిల్లా మార్కెటింగ్ అధికారి మహమ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. ఎసిపి రమణ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# బిసి బిల్లుకు జై కొట్టిన రెవంతన్న..!



జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్:( మార్చి. 18): జిల్లేడు- చౌదరి గూడెం, కొందుర్గు మండలాల సింగిల్ విండో చేర్మేన్ చిట్టెం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ దేశ ము లో కాని రాష్ట్రము లో నేడు చారిత్రాత్మక దినం అని ఆయన అన్నారు. బిసి లకు రిజర్వేషన్ కల్పించటం జరిగిందని ఇట్టి బిల్లును చట్ట సభల్లో ఆమోదం పొందడం బడుగు బలహీనర్గాలకు సామాజిక న్యాయం కేవలము కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్మవుతుందన్నారు నిరూపితమైంది అని ఆయన అన్నారు. బడుగు బలహీనర్గాల కోసము మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారు అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కి చేదోడు వాదోడుగా మనడైనమిక్ ప్రభుత్వ రంగాల సంస్థల చైర్మన్ షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శేంక రు నియోజక వర్గ అభి వృద్ధ ఏ లక్షాంగ కష్టపడుతున్నా రని సింగిల్ విండో చేట్మమెన్ చిట్టెం దామోదర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమములో తూంపల్లి రాంచందర్. ఎక్స్ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి. చెన్నయ్య. పాల్గొన్నారు.

## గుడిమల్కాపూర్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ ను పరామర్శించిన పామేన భీమ్ భారత్





షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 18 ) :షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మరియు గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అమ్మగారు జయమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి భౌతిక కాయానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ మరియు వీరితో పాటుగా పాల్గొన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు , మొయినాబాద్ మండలం అధ్యక్షులు మాణయ్య , జిల్లా సెక్రటరీ భార్గవ్ రామ్ , యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి , బిక్షపతి , సర్దార్ నగర్ మార్కెట్ డైరెక్టర్ నర్సింలు ,మహమ్మద్, ముజ్జు, జాంగిరి, మల్లేష్, నర్సింలు గౌడ్, మల్లేష్, ఆకాష్ రెడ్డి, చికుర్తి శ్రీకాంత్, శివారెడ్డి, మరియు హైతాబాద్ గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు పేరు తీయడాన్ని ఖండిస్తున్నాం...



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 18): తెలుగు వారి కోసం పోరాటం చేసి తెలుగు రాష్ట్ర కళను సాకారం చేసిన పొట్టి శ్రీరాములు పేరును ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగు యూనివర్సిటికి పొట్టి శ్రీరాములు పేరు ప్రతిపాదించగా ఆ పేరును ఇప్పుడు సువరం ప్రతాపరెడ్డి పేరుగా మార్చడాన్ని ఖండిస్తున్నామని ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలుగా రాని ఇబ్బంది ఇప్పుడు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి ఎందుకు అని సురవరం ప్రతాప్రెడ్డిపై మాకెంతో గౌరవం ఉందని కాని ఆర్యవైశ్యులు అయిన పొట్టి శ్రీరాములు పేరును తీరి ఆర్యవైశ్యులను అవమానించడం సరైనది కాదని ఆయన అన్నారు. ప్రతాప రెడ్డి పేరును ఇంకా దేనికైనా పెట్టాని పొట్టి శ్రీరాములు పేరును మార్చొద ని ఆయన కొరారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తారు విందు

## ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ దంపతులు





బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 18): రంజాన్ మాసంలో ముస్లింలు నిర్వహించే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని బడంగ్పేట్ మాజీ మేయర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ షరీఫ్ నగర్లో భారత్ జోడోయాత్ర మహమ్మద్ రియాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బడంగ్పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి దంపతులు పాల్గొన్నారు. అదేవిధంగా సుల్తాన్పూర్ గ్రామం మసీదులో జరిగిన ఇఫ్తార్ విందుకు కూడ హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ముస్లింలు తమ సంపాదనలో కొంత భాగాన్ని నిరుపేదలకు సహాయం చేయాలని వారి పవిత్ర గ్రంథంలో ఉన్నట్లు తెలియజేశారు. అల్లా ఆశీస్సులు వారిపై ఎల్లవేళలా ఉండాలని పారిజాత కోరారు. ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు, స్థానిక ముస్లింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగురింత దయాసాగర్ రెడ్డి, నాయకులు సామ భాస్కర్ రెడ్డి, సాయి,రియాసత్, ప్రవీణ్, రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలపడం హర్షణీయం

### – బీజేఎంపీ బీసీ సెల్ ప్రెసిడెంట్ అంకం శ్రీనివాస్



గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 18): కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లు అసెంబ్లీలో ఆమోదించి చరిత్ర సృష్టించిందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీసీ సెల్ ప్రెసిడెంట్ అంకం శ్రీనివాస్ నేత అన్నారు. అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి అందరి సభ్యుల మద్దతు కూడగట్టి విజయం సాధించిందని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్రెడ్డిని బీసీలందరూ గుర్తుంచుకుంటారన్నారు. అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ బిల్లు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ చారిత్రాత్మకమైన నిర్ణయంతో కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిందని తెలిపారు. ఇదే ఉత్సాహంతో పార్లమెంట్లో బిల్లు ఆమోదం పొందేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. బీసీలకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ అందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

# అర్ధరాత్రి దొంగల బీభత్సం



చేవెళ్ల, మేజర్న్యూస్(మార్చి 18): చేవెళ్ల మండలం సింగప్పగూడ, రామన్నగూడ గ్రామాల్లో దొంగలు బీభత్సం సృష్టించారు. సోమవారం రాత్రి తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేసుకుని నగదు చోరికి పాల్పడ్డారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.... సింగప్పగూడ గ్రామానికి చెందిన ములుగు శేఖర్రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి శంషాబాద్కు వెళ్లగా, కుమ్మరి మహేందర కిచెన్కు తాళం వేసి పక్కా గదిలో నివాసం ఉన్నారు. అర్ధరాత్రి సమయంలో ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు మస్కులు వేసుకుని కత్తులు, కర్రలు వెంట పట్టుకుని చోరికి వచ్చారు. తాళం వేసిన ఇండ్లను గుర్తించి వాటి పక్కనే ఉన్న ఇండ్లకు గొల్లెం పెట్టి చోరీ చేశారు. శేఖర్రెడ్డి ఇంట్లోని బీరువాలో దొరికిన 9,000 నగదును, మహేందర్రెడ్డి బియ్యం డబ్బాలో దాచిన రూ.10వేలు తీసుకెళ్లారు. రామన్నగూడ గ్రామానికి చెందిన షఫీ బైక్ను ఎత్తుకెళ్లారు. మస్కు వేసుకుని దొంగలు బీభత్సం సృష్టించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు.

## బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా రాములు గౌడ్



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చి 18) బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా బసగళ్ల రాములు గౌడ్ నియమితులయ్యారు. గతంలో ఎలివర్తి గ్రామ ఎంపీటీసీగా, మండల బిజెపి అధ్యక్షుడిగా ఆయన పని చేశారు. మంగళవారం రోజున మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం నూతనంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమితుడైన రాములు గౌడ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దోమలు బాబోయ్.. దోమలు



దోమలకు నివాసాలుగా మారిన
మేడ్చల్ - శామీర్ పేట కాలువ

మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 16) :మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో దోమలు దండయాత్ర చేస్తున్నాయి.. రోజురోజకు దోమలు పెరిగిపోతుండటంతో పట్టణవాసులు బెంబేలెత్తిపోతున్నారు. పట్టణంలోని పెద్ద చెరువు, తుమ్మ చెరువు, కిష్టాపుర్ వెళ్లే దారిలో ఉన్న కాలువలు దోమలకు ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. అలాగే ఖాళీస్థలాలు, రోడ్లపై మురుగునీరు నిలిచిపోయి దోమలకు ఆవాసకేంద్రంగా మారింది. సాధారణంగా వర్షాకాలంలో విజృంబించే దోమలు సమయంతో పనిలేకుండా 365 రోజులు తమదే రాజ్యం అన్న చందంగా చెలరేగిపోతున్నాయి. దీంతో మేడ్చల్ పట్టనవాసులు దోమల బారి నుంచి రక్షించుకోవటానికి నానా నరకయాతన పడుతున్నారు. మేడ్చల్ పురపాలక సంస్థ మలేరియా విభాగం కేవలం తూతూమంత్రంగా దోమల నివారణ చర్యలు చేపడుతున్నారు. పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది దోమల మందు చల్లినప్పటికీ దోమలకు ఏమీ కావటం లేదని అవి మరింత బలంగా తయారవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తూతూమంత్రంగా డ్రైడే ఫ్రైడే.. :**

మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో దోమల నివారణకు వారంలో కనీసం ఒక్క రోజు డ్రైడేగా పాటించాలని పురపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించేవారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికీ వెళ్ళి నీటి నిల్వలను తొలగించటంతో పాటు దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసేవారు. ప్రస్తుతం ఉన్నతాధికారుల ఉదాసీనత, అధికారుల నిర్లక్ష్యం వల్ల మొక్కుబడిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**ఫలితం ఇవ్వని ఫాగింగ్ :**

దోమల నివారణకు గతంలో ప్రతీ రోజు ఫాగింగ్ నిర్వహించే వారు ప్రస్తుతం ఫాగింగ్ కేవలం పేపర్ వర్క్ పరిమితం అయ్యిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తూతూ మంత్రంగా ఫాగింగ్ చేస్తున్నారు. కనీసం ఫాగింగ్ వల్ల ఒక్క దోమ కూడా చనిపోవటం లేదంటే అతిశయోక్తి కాదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**కంటినిండా నిద్ర కరువు..:**

రోజంతా కష్టపడి ఇంటికి వచ్చిన శ్రమజీవులకు దోమల వల్ల రాత్రిపూట కనీసం కంటినిండా నిద్ర కూడా కరువయ్యింది. దోమల వల్ల పట్టుమని పది నిమిషాలు కూడ కనురెప్పవాల్చలేని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు దోమల వల్ల నిద్ర పట్టక నరకయాతన అనుభవిస్తున్నారు. దోమల నివారణకు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఫలితం ఉండటం లేదని వాపోతున్నారు. దోమల వల్ల తరచూ అనారోగ్యం బారిన సైతం పడాల్సి రావటం వల్ల విలువైన సమయంతో పాటు ధనం కూడా వృధా ఖర్చు అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కష్టం. ఎప్పుడు తీరుతుందో ఎవరికి చెప్పుకోవాలో తెలియక లోలోన కుమిలిపోతున్నారు.

# ఎండుతున్న పంటలు.. మండుతున్న గుండెలు...

*మొదటిపేజీ తరువాయి...* మండల పరిధిలోని విఠలాపూర్,చౌడాపూర్, గ్రామాలతో పాటు ఆయా గ్రామాలలో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. బోర్ల కింద వరి, మొక్కజొన్న, జొన్న పంటలను సాగు చేయగా పంటలకు నీరు అందక పంటలు ఎండుముఖం పడుతున్నాయి. ఆరుగాలం శ్రమంతా వృధా అవ్వడంతో రైతులు కన్నీరు పెడుతున్నారు.

**రైతు ఆశలపై దెబ్బ..**

మొదటగా చెరువులు,కుంటలు జలకళను సంతరించుకోవడంతో రైతులు యాసం గిపై ఆశలు పెంచుకున్నారు.వరి సాగు వైపు మొగ్గు చూపారు.అయితే మార్చి నెలలలోనే ఎండలు తీవ్రరూపం దాల్చడంతో వ్యవసాయ బోర్లాల్లో నీరు అడుగంటిపోతున్నాయి. బోర్లల్లో నీరు ఇంకిపోతున్నది. దీంతో వరికి సరిపడా నీరందించలేక రైతులు అల్లాడుతున్నారు.పంటను దక్కించుకోవాలన్న తపనతో కొందరు వ్యవసాయ బావుల్లో పూడికతీతను చేపట్టారు.మరికొందరు అప్పు చేసి బోర్లు వేయిస్తున్నారు. అయినా చుక్కనీరు పడకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.చేసేదేమీ లేక పొట్ట దశలో నెర్రెలువారిన చేనులో పశువులను మేపుతున్నారు.

**పొట్ట దశలో ఉన్న పొలాన్ని ఎడ్లతో మేపుతున్నాం:. రైతు చాకలి యాదయ్య**



చౌడాపూర్ గ్రామానికి చెందిన చాకలి యాదయ్య బోర్లో ఉన్న నీటిని చూసి రెండు ఎకరాలు వరిని సాగు చేశారు.పొలం పొట్ట దశకు వచ్చింది. బోర్లాల్లో నీళ్లు అడుగంటిపోయాయి.30 రోజులైనా గడిస్తే పంట చేతికి వచ్చేది,తమ పొలం చుట్టుపక్కల ఉన్న చెరువులో నీళ్లు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి.ఒక ఎకరకి పెట్టుబడి సుమారు రూ.40 వేలు పంట పెట్టుబడి పెట్టారు.చేసేది ఏమీ లేక ఆ రైతు పశువులను పొలాల్లో మేపుతున్నాడు.

# ఎస్సీ ఎస్టీలతో ఆడుకోవద్దని హెచ్చరిక

*మొదటిపేజీ తరువాయి...*





సమావేశంలో ఆయన పాల్గొని, అనంతరం మీడియాతో మాట్లాడుతూ, అధికారులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

**46 నెలలుగా సబ్సిడీ రుణాలపై నిర్లక్ష్యం**

శాసనసభ నియోజకవర్గాల్లో ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన సబ్సిడీ రుణాలపై గత 46 నెలలుగా తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతోందని రామచందర్ మండిపడ్డారు. రుణాల మంజూరులో జాప్యం వల్ల లబ్ధిదారులు నాన్-పర్ఫామెన్స్ అకౌంట్స్, సిబిల్ సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో రుణాలు క్రమం తప్పకుండా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**కేంద్ర ప్రభుత్వ కఠిన సూచనలు**

అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నప్పటికీ, రాష్ట్ర స్థాయిలో అమలులో లోపాలు కనిపిస్తున్నాయని రామచందర్ వ్యాఖ్యానించారు. కేంద్రం అందించే పథకాలను సరైన విధంగా అమలు చేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హరిజనులు, గిరిజనులతో ఆడుకోవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**ఎస్సీ, ఎస్టీ సమస్యలపై సమగ్ర సమీక్ష**

ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలు, ఉపాధి అవకాశాలు, విద్య, పౌష్టికాహారం, హాస్టళ్ల నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ లబ్ధిదారుల సంఖ్య, ఫీజు భర్తీ ఆలస్యమైతే విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**పథకాలకు అవగాహన కల్పించాలి**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను ఎస్సీ, ఎస్టీ వర్గ ప్రజలు ఉపయోగించుకునేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళలకు అందించే సబ్సిడీ రుణాల గురించి అవగాహన కల్పించడంతో పాటు పారదర్శకత పాటించాలని, స్వయం ఉపాధి కోసం చిన్న, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించాలని చెప్పారు.

**అట్రాసిటీ కేసుల్లో సత్వర న్యాయం**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, తహసీల్దారులు కుల ధృవీకరణ పత్రాలను త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

**ఎస్సీ రుణాలను ఎస్సీలకే కేటాయించాలి**

ఎక్సైజ్ శాఖ ద్వారా మద్యం దుకాణాల లైసెన్స్‌లు ఎస్సీలకే కేటాయించాల్సిందిగా, ఇతరులకు విక్రయిస్తే చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. బ్యాంకర్లు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి లబ్ధిదారులకు రుణాలు అందేలా చూడాలని లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ఆదేశించారు.

**ప్రభుత్వ అధికారులకు కీలక సూచనలు**

ఈ సమీక్షా సమావేశానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, డీసీపీలు పద్మజ, కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్‌ఓ హరిప్రియ, ఆర్డీఓలు శ్యాంప్రకాష్, ఉపేందర్ రెడ్డి, జాతీయ కమిషన్ డైరెక్టర్ జి. సునీల్ కుమార్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

సమీక్ష ప్రారంభానికి ముందు, వడ్డేపల్లి రామచందర్‌కు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పోలీసు వందనం స్వీకరించిన తర్వాత, అధికారులతో సమీక్ష నిర్వహించి, ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సంబంధించి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

# రాజీవ్ యువ వికాసంతో నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు

*మొదటిపేజీ తరువాయి...* ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక సాయం అందించడానికి ఉద్దేశించిన ఈ పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నైపుణ్యం ఉండీ ఉద్యోగం లభించని యువతకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఉద్దేశించిన ఈ పథకం ముందు ముందు మరింత పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 నుంచి 5 వేల మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందని, ఈ పథకం ద్వారా అర్హత ఉన్న వారికి 50 వేల నుంచి 4 లక్షల వరకు సహాయం అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 57 వేలకుపైగా ఉద్యోగాలు ఇవ్వడంలో ఎక్కడా చిన్న పొరపాటు జరగకుండ పూర్తిగా పారదర్శకంగా భర్తీ చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. 22 వేల మంది టీచర్ల ప్రమోషన్లు, 30 వేల టీచర్ల బదిలీల్లో సైతం ఎక్కడా చిన్న ఆరోపణ రాకుండ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకున్నదని డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్:(మార్చ్18) మండలం అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గిరిజాపూర్ గ్రామానికి చెందిన హరిజన అమృతమ్మకు రూ.1,50,000 (లక్ష యాభై వేలు) ఎల్ఓసీ మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హన్మంత్ రెడ్డి, లక్ష్మయ్య ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

# బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 18)బీ బీసీ అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకుసాగుతుందని కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీల అభ్యున్నతికై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అందులో భాగంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించడం ఎంతో హర్శనీయమైన నిర్ణయమని పెర్కొన్నారు. రానున్నరోజుల్లో బీసీలకు మరింత ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు జంగయ్య, బీసీ సెల్ అధ్యక్షులు మహేష్, మార్కెట్ కమిటీ డైరక్టర్ రాంచంద్రయ్య, మాజీ ఎంపీటీసీ ఆనందం, మోర వెంకటయ్య, అమృతయ్య, అంబు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి నాట్కో ఫార్మసి రూ. 5లక్షల విరాళం



నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 18): నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్పదేవాలయ నిర్మాణానికి మండల పరిధిలోని నాట్కో ఫార్మసి వారు 5లక్షల రూపాయల విరాళం అందజేశారు. ఈ మేరకు నాట్కో ఫార్మసి ప్రతినిధులు ప్రసాద్, సత్యనారాయణ, సాంబశివరావులు మంగళవారం ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి తమవంతుగా 5లక్షల రూపాయల విరాళాన్ని ఆలయ నిర్మాణకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు, నాయకులు దేపల్లి అశోక్‌గౌడ్, కొమ్ము కృష్ణ, కుమారస్వామి, ఎగిరే శ్రీకాంత్, చించేటి కృష్ణ ,జంగయ్య, అంజి యాదవ్, మల్లేష్, నెహ్రూ, బాబు, పెద్ద నర్సింహ్మా పాల్గొన్నారు.

## ఈ నెల 21న కందుకూరు తైబజార్ వేలం పాట



కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 18): కందుకూరు మండల కేంద్రంలో వారాంతపు సంతకు సంబంధించి 2025-26 సంవత్సరానికి గాను ఈ నెల 21 శుక్రవారం రోజున కందుకూరు గ్రామ పంచాయతీ ఆవరణలో ఉదయం 10:30 గంటలకు తైబజార్ వేలంపాట ప్రత్యేక అధికారి బి.సరిత అధ్యక్షతన నిర్వహించనున్నామని గ్రామపంచాయతీ కార్యదర్శి వి.సురే ందర్‌గౌడ్ మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. తైబజార్ వేలం పాటలో పాల్గొనే వారు ముందుగా 10 వేల రూపాయలు చెల్లించాలని, వేలం పాటు దక్కించుకున్నవారు 3 రోజులలో 50 శాతం డబ్బులు చెల్లించాలని తెలిపారు.మిగతా 50 శాతం డిసెంబర్ నెలాఖరు నాటికి చెల్లిస్తామని అగ్రిమెంట్ చేసుకుని ఒకరిని శూరిటిని ఇస్తు గ్రామ పంచాయతీకి సమర్పించాలని పేర్కొన్నారు. అలా చెల్లించని యెడల వేలం పాట రద్దు చేసి రెండవ వేలం పాట పాటదారునికి అప్పగించడం జరుగుతుందని, డబ్బులు తిరిగి ఇవ్వబడవని తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు వేలం పాటలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఓటర్ల జాబితా తయారీ నిరంతర ప్రక్రియ

**ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 18): ఓటర్ల జాబితా ప్రక్రియ నిరంతరం అని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మహేశ్వరం-50 అసెంబ్లీ నియోజకవర్గంలోని రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఈఆర్వో, ఆర్డీవోలు సమావేశం నిర్వహించారు.ఓటర్ల జాబితా మెరుగుదలకు సూచనలు సలహాలు స్వీకరించారు. అవసరం ఉన్న చోట కొత్త పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయాలని పలువురు పార్టీ ప్రతినిధులను కోరారు. డూప్లికేట్ ఓటర్లు, చనిపోయిన ఓటర్లను జాబితా నుండి తొలగించాలని రాజకీయ పార్టీ ప్రతినిధులు సమావేశంలో కోరారు. ఓటర్లు క్షుణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి తరహాలో మీర్‌పేట్ కార్పొరేషన్ ఇంటి పన్నులు తగ్గిస్తామని... మంత్రి హామీ

- మీర్పేట్ ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్
- మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కే ఎల్ ఆర్ తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి
- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 18): జిహెచ్ఎంసి లో ఉన్నట్లే మీర్పేట్ కార్పొరేషన్లో ఇంటి పన్నులు తథాస్తుగా ఉండేటట్లు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, వర్కింగ్ ప్రెసిడెంట్ జనరల్ సెక్రెటరీ ,వైస్ ప్రెసిడెంట్ కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జి కె ఎల్ ఆర్ సహ సహకారాలతో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసి ఎం ఎం సిలో నున్న ఇంటి పన్నులు తగ్గించాలని విన్నత్పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... మీర్పేట్ కార్పొరేషన్లోని ఇంటి పన్నులు అధికంగా వేస్తున్న విషయాన్ని ఐటి శాఖ మంత్రి దృష్టికి తెలపడంతో వారు సానుకూలంగా స్పందించి జిహెచ్ఎంసి తరహా మీర్పేట్ కార్పొరేషన్ లో ఇంటి పన్నులను తగ్గించడానికి అన్ని విధాలుగా మంత్రి శ్రీధర్ బాబు సహకారలతో హామీ ఇచ్చినట్లు ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ త్వరలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అన్ని కాలనీలకు ఇంటి పన్ను తగ్గిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కేఎల్ఆర్ కు సంక్షేమ సంఘం నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తూళ్ల దేవేందర్ గౌడ్ 73వ జన్మదిన వేడుకలు





మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి18): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోం శాఖ మంత్రి ,మాజీ రాజ్యసభ సభ్యులు తూళ్ళ దేవేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు,మంగళవారం తుక్కుగూడ శ్రీనగర్‌లోని వారి నివాసంలో ఘనంగా నిర్వించారు. కీసరగుట్ట, మహేశ్వరం ఆలయంలోని వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. దేవేందర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని దేవేంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసారు, ఈ శిబిరంలో 503 మంది ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 70 మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేయడం జరిగింది. దేవేందర్ గౌడ్ జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చి దేవేందర్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తూళ్ల విజయేందర్‌గౌడ్, వినియేందర్ గౌడ్,వీరేందర్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా బీజేపీపార్టీ మాజీ అధ్యక్షులు అంజన్‌కుమార్‌గౌడ్, బొక్క నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్, పాపయ్యగౌడ్,మహేశ్వరం మండల పార్టీ అధ్యక్షులు టి యాధిష్, అయిళ్ల యాదయ్యగౌడ్, బీజేపీ నాయకులు ,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం మొక్కలు ధ్వంసం చేసినవారిపై చర్యలకు పోలీసులకు ఫిర్యాదు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 18):మాడ్గుల మండలంలోని 33 గ్రామపంచాయతిల పరిధిలోని రహదారుల వెంట హరితాహారం పథకం ద్వారా నాటి సంరక్షించిన మొక్కలను ధ్వంసం చేసినవారిపై చర్యలు చేపట్టాలని కోరుతూ మంగళవారం మాడ్గుల ఎంపిఓ, ఇంచార్జ్ ఎంపిడిఓ వేజన్న పోలీసులకు ఫిర్యాదుచేశారు. మాడ్గుల శివాలయం ఆవరణతో పాటు పెద్దమాడ్గుల నుండి సబ్‌స్టేషన్‌కు వెళ్ళే దారివెంట హరితాహారం మొక్కలకు నిప్పుపెట్టడంతో తగులబడి పోయినట్లు, వెంటనే మొక్కల ధ్వంసానికి పాల్పడ్డవారిపై చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు పర్యావరణానికి విఘాతం కలుగకుండ కాపాడాలని ఆయన పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి మనుగడను కాంక్షించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరితాహారం ద్వారా లక్షల రూపాయలు వెచ్చించి మొక్కల పెంపకం చేపడితే కొందరు మొక్కలను ధ్వంసం చేస్తూ, నిప్పుపెట్టి ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నట్లు తెలిపారు.

## మెగా జాబ్‌మేళాను నిరుద్యోగులంతా సద్వినియోగం చేసుకోవాలి

**– ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మార్చి 18): క్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25న కల్వకుర్తి పట్టణంలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ , టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. జాబ్‌మేళాను నియోజకవర్గంలోని అన్ని మండలాల నిరుద్యోగులంతా సద్వినీయోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈమేరకు ఆమనగల్లు పట్టణంలోని ఐక్యతా ఫౌండేషన్ కార్యాలయంలో మంగళవారం ఆయన జాబ్ మేళాపై నిరుద్యోగ యువతకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ,యువకులను దృష్టిలో ఉంచుకొని ఈనెల 25న కల్వకుర్తి పట్టణంలోని సికెఆర్ ఫంక్షన్ హాల్లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు, ఈ జాబ్ మేళాకు 50కి పైగా కంపెనీల ప్రతినిధులు హాజరై తమకు అవసరమైన ఉద్యోగులను ఎంపిక చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా జాబ్‌మేళా ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలోని 5వేల మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐక్యతా ఫౌండేషన్ కృషిచేస్తున్నట్లు సుంకిరెడ్డి వివరించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులంతా సద్వినీయోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నిరుద్యోగులు, ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు, వాలీంటీర్లు పోలెపల్లి శ్రీనివాస్ రెడ్డి, అభినవ్‌రెడ్డి, అండేకర్ రాజశేఖర్, మల్లేష్ నాయక్, దుడ్డు కృష్ణ, శాంతిలాల్, రచ్చ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# చౌడాపూర్ మండలానికి నోచుకోని పోలీస్ స్టేషన్

● చౌడాపూర్ నూతన మండల కేంద్రంగా ఏప్రిల్ 2021నా ఏర్పాటు ● ఐదు సంవత్సరాలు కావస్తున్నా ఏర్పాటు చేయని పోలీస్ స్టేషన్ ● పోలీస్ స్టేషన్ ప్రారంభమెప్పుడో..?

● బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎరుకలి కృష్ణయ్య ముదిరాజ్

చౌడాపూర్,మేజర్ న్యూస్ (మార్చి 18): చౌడాపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటంచినప్పుడు చౌడాపూర్ గ్రామంతో పాటు ఆయా గ్రామపంచాయతీల ప్రజలకు సంతోషంతో పాటు అంతులేని దిమగా మారింది. కలను నెరవేర్చిన నేతలు కార్యాలయాల ఏర్పాటులో హడావిడిగా తహసీల్దార్ కార్యాలయాన్ని, వ్యవసాయ, విద్యాధికారి,గత నెలలో ఎంపీడీఓ,కార్యాలయన్ని ప్రారంభించి.. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీస్ స్టేషన్ను మాత్రం విస్మరించారు. చౌడపూర్ గ్రామంతోపాటుగా పరిసర గ్రామాల కోరిక మేరకు తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 24వ తేది 2021న 14 రెవె న్యూ గ్రామాలతో చౌడాపూర్ గ్రామాన్ని మండల కేంద్రం చేసి రెవెన్యూ మండలం ఏర్పాటుకు గెజిట్ విడుదల చేసింది. అనంతరం జూన్ 11న తహసీల్దార్ కార్యాలయం మండల విద్యాధికారి కార్యాలయాన్ని ప్రారంభించారు.చౌడాపూర్ పోలీస్ స్టేషన్కు ఎంపిక చేసిన కార్యాలయానికి గ్రామపంచాయతీ కార్యాలయన్ని చేశారు.గత నెలలో ప్రారంభించిన ఎంపీడీఓ కార్యాలయంలో పూర్తిస్థాయిలో లేని అధికాలు మండలం ఏర్పటై ఐదు సంవత్సరలు కావస్తున్నా ఇంత వరకు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయలేదు. ఎంపీడీఓ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రతి ఒక్క అధికారి డిప్యుటేషన్ పై వచ్చిన వారే తప్పా పూర్తిస్థాయిలో నియమింపబడని పరిస్థితి నెలకొంది. తహసీల్దార్,ఎంపీడీఓ,తదితర కార్యాలయల ప్రారంభంలో చూపిన ఉత్సాహన్ని పోలీస్ స్టేషన్ ఏర్పాటులో ఎందుకు చూపడం లేదని ప్రజలు నాయకుల తీరుపై ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.క్షేత్రస్థాయిలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఉప యోగకరంగా ఉన్న కార్యాలయ భవనాన్ని మార్పు చేసి



గ్రామపంచాయతీకి కేటాయించారు. గ్రామ పంచాయతీల తీర్మానంతో పాటుగా జిల్లా పాలనాధికారుల నివేదికను రాష్ట్ర పోలీసు శాఖకు పంపించినప్పిటికీ అక్కడి నుంచి ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు అందకపోవడంతో పోలీస్ స్టేషన్ ఏర్పాటు ఇప్పట్లో అయ్యేనా అని మండల ప్రజలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తే శాంతి భద్రతలు పూర్తిస్థాయిలో కాపాడవచ్చని మండల ప్రజలు అన్నారు.

**పోలీస్ స్టేషన్ ప్రారంభమెప్పుడో..?**
**బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు**
**ఎరుకలి కృష్ణయ్య ముదిరాజ్..**



చౌడపూర్ మండలాన్ని నూతనంగా ఏర్పాటు చేశారు.కానీ ఇప్పటి వరకు చౌడాపూర్ మండల కేంద్రానికి నోచుకోని పోలీస్ స్టేషన్ అని బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎరుకలి కృష్ణయ్య ముదిరాజ్ అన్నారు. ప్రజలకు సంబంధించిన పోలీస్ స్టేషన్ ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదుకానీ ప్రజలను తాగుబోతులుగా మార్చేందుకు వైన్స్ దుకాణాలను మంజూరు చేశారు.మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తే రోడ్డు ప్రమాదాలు కూడా కొంత వరకు తగ్గుతాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వన్ని కోరారు.

# మద్యం మత్తులో లైన్మెన్ ?

● యువకుడికి విద్యుత్ ఘాతం
● గాయాలతో బయటపడ్డ యువకుడు గుగులోత్ రమేష్

మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 18) :మద్యం మత్తులో ఉన్న లైన్మెన్ మాధవ రెడ్డి నిర్లక్ష్యం వల్ల గుగులోతు రమేష్ నాయక్ అనే యువకుడు విద్యుత్ ఘాతానికి గురయ్యి చిన్నపాటి గాయాలతో బయటపడ్డాడు. ఈ ఘటన మేడ్చల్ మండలం కిష్టాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన గుగులోతు రమేష్(25) నగరంలోని నల్లకుంటలో నివాసముంటూ రవిశంకర్ రెడ్డి అనే విద్యుత్ కాంట్రాక్టర్ దగ్గర పనిచేస్తున్నాడు. కిష్టాపూర్ నుంచి రావల్ కోల్ కమాన్ వరకు 11 కేవీ విద్యుతు లైన్ వేసే పనులు నిర్వహిస్తుండగా విద్యుత్ సరఫరా జరిగి, కింద పడిపోయాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడటంతో అతడిని చికిత్స నిమిత్తం మేడ్చల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే ఎల్సి తీసుకోవడంతో పాటు సరైన భద్రత చర్యలు తీసుకొని కారణంగా తన భర్త విద్యుత్ ప్రమాదానికి గురైనట్టు రమేష్ భార్య గుగులోత్ స్రవంతి మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**ప్రమాదం ఎలా జరిగింది :**

కిష్టాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంచేందుకు మరమ్మతులు చేపట్టారు. ఇందుకోసం కిష్టాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ముందుగానే ప్రకటించారు. విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో విద్యుత్ తీగలు వేసేందుకు ఔట్ సోర్సింగ్ కార్మికులతో పనులు చేయిస్తున్నారు. గుగులోతు రమేష్ 11 కేవీ విద్యుత్ లైన్ వేసే పనులు నిర్వహిస్తుండగా ఒకేసారి విద్యుత్ సరఫరా జరగడంతో విద్యుత్ ఘాతానికి గురై కిందపడి గాయాలపాలయ్యాడు. పనులు చేస్తున్న వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అక్కడే ఉన్న లైన్మెన్ మాధవరెడ్డి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని సబ్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారు. అయితే ఆ సమయంలో



విద్యుత్ ప్రమాదం జరిగిన స్థలంలో స్థానికులు, పోలీసులు

లైన్మెన్ మాధవరెడ్డి మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. లైన్మెన్ సూచనల మేరకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంతో విద్యుత్ పనులు చేసేందుకు స్థంభంపై ఉన్న రమేష్ నాయక్ విద్యుత్ ఘాతానికి గురై కిందపడడంతో గాయాల పాలయ్యాడు. విషయం తెలుసుకున్న కార్మికులు లైన్మెన్ మాధవరెడ్డిని స్తంభానికి కట్టేసి కొట్టారు. సమాచారం అందుకున్న మేడ్చల్ పోలీసులు వెంట నే అక్కడికి చేరుకొని లైన్మెన్ మాధవరెడ్డిని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ ఘటనలో లైన్మెన్ మాధ వరెడ్డితో పాటు కిష్టాపూర్ సబ్ స్టేషన్ ఏఈపై మే డ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెద్దేముల్‌లో ఘనంగా ద్యావరి నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

● కేక్ కట్ చేయించిన కాంగ్రెస్ నాయకులు
● పాల్గొన్న పీఆర్టీయు రాష్ట్ర, మండల శాఖ నాయకులు



పెద్దేముల్ మండల కేంద్రంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు ద్యావరి నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 18): పాఠశాల నుండే తెలుగు వ్యాసరచనలు ,చిన్న నాటి నుండే తెలుగు భాషపై ఎనలేని అభిమానం ,వక్తృత్వం , కవితల స్థాయిలో ఎన్నో బహుమతులు గెలుపోందిన, పీఆర్‌టీయు రాష్ట్ర నాయకుడు, పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాల అంగ్ల ఉపాధ్యాయుడు ద్యావరి నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు తాండూరు, పెద్దేముల్, యాలాల మండల పీఆర్‌టీయు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గోని నరేందర్‌రెడ్డితో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, జిల్లా యువ నాయకులు మైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి , తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి,పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ కోహీర్ రవిశంకర్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు డీవై. చిన్న నర్సిములు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు క్రిష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు రియాజ్, పెద్దేముల్ గ్రామ పంచాయతి మాజీ వార్డు సభ్యుడు కుమ్మరి విఠల్ ,ఉప్పరి సాయి బాబ, పీఆర్‌టీయు రాష్ట్ర, మండల శాఖ నాయకులు నవీన్ కుమార్, జైపాల్‌రెడ్డి, వెంకటరెడ్డి, మెగులయ్య, మధుసుదన్‌రెడ్డి, వెంకటరెడ్డి, గెబ్యా నాయక్, రవికాంత్‌రెడ్డి, బంధ్యప్ప, చిట్టెపు నవిందర్‌రెడ్డి, గోపిక్రిష్ణతో పాటు తదితరులు పాల్గోన్నారు. అనంతరం కెట్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు తెలియచేశారు.మరెన్నో వేడుకలు జరుపుకోవాలని పలువురు కోరారు.



కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయుడు నరేందర్ రెడ్డి

కల్వకుంట్ల కవిత అక్క పోరాట ఫలితమే

# 42% బీసీ రిజర్వేషన్ సాధన

● యునైటెడ్ పూలే ట్రస్ట్ కన్వీనర్ కుమ్మరి శ్రీనివాస్



ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 18)ః తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో 42% బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించడాన్ని యునైటెడ్ పూలే ట్రస్ట్ (జఖీఈ) కన్వీనర్ కుమ్మరి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయానికి ప్రధాన కారణం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క అహర్నిశ కృషి అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో అనేక రౌండ్ టేబుల్ సమావేశాలు, సభలు, సదస్సులు, చర్చలు,ధర్నాలు నిర్వహించడం ద్వారా బీసీ హక్కుల సాధనకు కవితక్క నిరంతరం శ్రమించారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించడం బీసీ వర్గాల సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుంది.విద్య, ఉద్యోగ,రాజకీయ రంగాల్లో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం లభించేందుకు ఇది ఒక గొప్ప ముందడుగు అని శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ చారిత్రక నిర్ణయానికి కృషి చేసిన కవితక్క కు వికారాబాద్ జిల్లా బీసీ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.

# విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి

● సైకాలజిస్టు డాక్టర్ లక్ష్మణ్



సైకాలజిస్టు డాక్టర్ లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, నాయకులు, ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట్, మార్చి 18 (మేజర్‌న్యూస్): విద్యార్థులు ఏకాగ్రతతో చదువుతూ మంచి మార్కులు సాధించాలని సైకాలజిస్టు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. మంగళవారం బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవం, పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు పరీక్షలు అంటే భయపడోద్దని, శ్రద్ధతో, ఏకాగ్రతతో చదువుతూ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని సూచించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి మాట్లాడుతూ అన్నీ రంగాల్లో వెనకబాటుకు గురైన కొడంగల్ ప్రాంతంలో సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే మెడికల్, ఇంజనీరింగ్, వెటర్నరీ, నర్సింగ్, జూనియర్ కళాశాలలను మంజూర్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, వెంకట్రాములుగౌడ్, రాంచంద్రారెడ్డి, సంతోష్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఎర్పాటుకు రూ.50వేల విరాళం




పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై సంతోష్ కుమార్‌కు సీసీ కెమెరా ఏర్పాటుకు విరాళం అందజేస్తున్న దృశ్యం

పరిగి, మేజర్‌న్యూస్ (మార్చి 18)ః పరిగి. పరిగి పట్టణంలోని వెంకటేశ్వర పరిగి హార్డ్వేర్ అసోసియేషన్ తరపు నుండి సీసీ కెమెరాలు ఏర్పాటుకు రు.50వేల రూపాయలు విరాళంగా మంగళ వారం స్థానిక సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై సంతోష్ కుమార్ కు అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ. శ్రీనివాసులు వైస్ ప్రెసిడెంట్ ముకుంద రెడ్డి, కమిటీ సభ్యులు కలిసి అందజేశారు.

## రాజీవ్ వికాస పథకం యువత సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు రాజు



మహేశ్వరం,మేజర్ న్యూస్ (మార్చి18): రాజీవ్ వికాస పథకం యువత సద్వానియోగం చేసుకోవాలని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో హర్షనీయం అని యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు గొల్లూరి అన్నారు.మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ...యువత కోసం రాజీవ్ యువ వికాసం స్కీం రూ.4 లక్షలు.. రూపాయల కొరకు అందరూ అప్లై చేసుకోగలరని కోరుతున్నాను. తెలంగాణలోని యువత కోసం రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త పథకాన్ని ప్రారంభించారు సుమారు రూ. 6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పేరుతో ఈ పథకాన్ని మార్చి 17న ప్రారంభించారు. ఈ పథకం కింద.. సుమారు 5 లక్షల మంది నిరుద్యోగులకు లబ్ది చేకూరనుంది రాష్ట్ర ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత నిరుద్యోగ యువకులకు ఈ పథకం క్రింద 4 లక్షల రూపాయల ఇవ్వనుంది ప్రతి ఒక్క నిరుద్యోగ యువకులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారని అన్నారు.. లోన్ మొత్తాన్ని బట్టి 60 నుంచి 80 శాతం వరకు ప్రభుత్వమే సబ్సిడీ వస్తుంది. ఈ పథకం ద్వారా తెలంగాణవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారని పేర్కొన్నారు. పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించినందుకు నిరుద్యోగుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## మాలల పట్ల పక్షపాత వైకరిని వీడాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 18)॥ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలల పట్ల పక్షపాత వైకరిని వీడాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్ మండిపడ్డారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... ఎస్సీ కులగణన 2025 జనాభా లెక్కల ప్రకారం కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 2011జనాభా లెక్కల ప్రకారం వర్గీకరణ చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణ వల్ల ఎస్సీల్లోని బలమైన విభజన రేఖ ఏర్పడుతుందన్నారు. ఎస్సీ కులాల్లో తీవ్ర ద్వేషాన్ని, అనైకతను పెంపొందిస్తుందన్నారు. మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేధన వ్యక్తం చేశారు. మాలలను మనువాదులు, ద్రోహులు, సామాజిక స్మగ్లర్లుగా చిత్రీకరించి సమాజం ముందు దోషులుగా నిలబెట్టేలానే కుట్రలను మాల సమాజం తిప్పికొట్టేందుకు సమరశీల పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తమ ఉనికిని కోల్పోతున్న మాలలు మౌనం వహించడం, మాలల ఆస్తిత్వానికే ప్రమాదం అన్నారు. ఇప్పటికైన మాల ప్రజలంతా మౌనం వీడి ఆస్తిత్వ పోరాటాలకు సిద్ధం కావాలని, వర్గీకరణ వల్ల మాలలకు జరిగే అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి నిరసనల ద్వారా తెలియజేయాలని సూచించారు.

### తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బ తీశారు

### –బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు శ్రీధర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 18): తెలుగు మాట్లాడే వారికి రాష్ట్ర ముండాలని కోరుకున్న మహనీయుడు పొట్టి శ్రీరాములు అని అలాంటి నాయకుడి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి తొలగించడం బాధకరమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు శ్రీధర్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టిశ్రీరాములు పేరును తొలగించడం ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బ తీసేలా ఉన్నాయని వాపోయారు. ఆర్య వైశ్యులను అవమానించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తి కాదంటూ పేరు మార్చామని చెబుతున్నారని, తెలంగాణలో తెలంగాణకు సంబంధం లేని ఎంతో మంది వ్యక్తుల పేర్లు మార్చే దైర్యం చేయగలరా అని ప్రశ్నించారు. పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తే వైశ్యుల నుంచి ఎలాంటి ఇబ్బంది ఉండదనే ఉద్దేశ్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకుందని మండిపడ్డారు. అంతేకాకుండా తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని నిర్ణయించారని, తాము ఈ విషయాన్ని తప్పు పట్టడం లేదని, కానీ మరో యూనివర్సిటీకి ఆయన పేరును పెట్టాలని డిమాండ్ చేశారు.

## బిజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా వెంకట్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 18) : బిజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మంచాల గ్రామానికి చెందిన వింజమూరి వెంకట్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అద్యక్షులు కిషన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ తన సేవలను గుర్తించి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు. తన శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ పాఠశాల పేరు నిలబెట్టాలి..







మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 18)॥ ప్రభుత్వ పాఠశాల పేరు నిలబెట్టాలని నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదొవ తరగతి చదువుకునే విద్యార్థులు వీడ్కోలు దినొత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు దేనిలోనూ తక్కువ కాదు అని నిరూపించుకునేందుకు ప్రతి ఒక్కరు కష్టపడి చదవి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కీర్తికి పెంచాలని అన్నారు. ప్రతి ఒక్కరు పదోవ తరగతి పరీక్షలు బాగా రాయాలని కొరారు. విద్యార్థులకు ఆర్థికంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే వారికి తగిన ఆర్థిక సాయం చేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులు తమ తమ స్కిట్‌ని, డాన్సులను వేసి అందరిని అలరించి ఉపాధ్యాయులకు, వారికి మధ్య ఉన్న అనుభందాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం బోజనం ఏర్పాట్లు చేసి అందరు సంతోషంగా వేడుకను జరుపుకొవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్‌లో మర్కెట్ కమిటి డైరెక్టర్ కుమార్, మాజీ సర్పంచ్ యాలల నరేష్, మాజీ కౌన్సిలర్ కావ్య శ్రీరాములు, బి. రవికాంత్‌రెడ్డి, గంగాధర్, మాజీ వార్డు మెంబర్, రాజేష్‌తో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి నేదునూరులో వేంకటేశ్వర స్వామీ బ్రహ్మోత్సవాలు

★ఐదు రోజుల పాటు ఘనంగా ఉత్సవాలు ★బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 18): కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ అలివేలుమంగ, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామీ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ఘనంగా జరుగనున్నాయి. అయిదు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో భాగంగా 19 వ తేది బుధవారం విష్వక్సేరార్చన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, మత్సంగ్రహణం, అంకురార్పణ,, 20న గురువారం అభిషేకము, ధ్వజరోహణం, రాత్రికి గరుడసేవ, 21 వ తేది శుక్రవారం మధ్యాహ్నం 1 గంటలకు స్వామీ వారి కళ్యాణోత్సవం, రాత్రికి రథోత్సవం, 22 శనివారం ఉదయం 9 గంటలకు కుంకుమార్చన, 11 గంటలకు సామూహిక సత్యనారాయణ వ్రతాలు, 23వ తేది శనివారం పూర్ణహుతి, సప్తవర్ణాలతో కార్యక్రమాలు పూర్తి అవుతాయి. గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో కలిసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేయనున్నారని మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి తెలిపారు . స్వామీ వారి కల్యాణోత్సవంలో ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామీ వారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

# నిరీక్షణకు దక్కిన ఫలితం

## హస్టల్ వార్డెన్ ఉద్యోగానికి ఎంపికైన సీఆర్‌పీ



బొంరాస్‌పేట్, మార్చి 18 (మేజర్‌న్యూస్): దుద్యాల మండల కేంద్రానికి చెందిన మాసుల పద్మమ్మ, చిన్న సాయన్న కుమారుడు మాసుల శశివర్ధన్ హస్టల్ వార్డెన్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. గత 11 సంవత్సరాలుగా విద్యాశాఖలో సీఆర్‌పీగా విధులు నిర్వహిస్తున్న శశివర్ధన్ హస్టల్ వార్డెన్ ఉద్యోగానికి ఎంపిక కావడంతో తల్లి దండ్రులు, గ్రామస్థులు అభినందించారు.


## అధికారంలో ఉన్నప్పుడు పొగడ్తలు... నేడు విమర్శలు

### మజ్లిస్ పాలనతో పాతబస్తీ ప్రజలు విసిగిపోయారు:షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 18):తెలంగాణాలో అధికారంలో వున్నా పదేండ్లలో బిఆర్ఎస్ పార్టీని, నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ ని దేశ్ కి నేత అని నిత్యం పొగడ్తలతో ముంచెత్తిన అక్బరుద్దీన్ ఓవైసి నేడు అసెంబ్లీ సాక్షిగా బిఆర్ఎస్ పార్టీ పై విమర్శలు చేయడం ఆయన ద్వంద్వ వైఖరికి, దిగజారుడుతనానికి నిదర్శనం అని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ. అక్బరుద్దీన్ ఓవైసీ తన ఆస్తులను రక్షించుకోవాడానికి అసెంబ్లీలో చేస్తున్న విన్యాసాలు చూసి పాత బస్తి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. గత ఆరు దశబ్దాల మజ్లిస్ పార్టీ కుటుంబ పాలనతో పాత బస్తి ప్రజలు విసిగిపోయారన్నారు. మజ్లిస్ పాలనతో పాత బస్తిలోని ముస్లింలు ఆర్థికంగా,విద్యాపరంగా వెనకబాటుకు గురైతే మరోపక్క ఓవైసి కుటుంబం ఆస్తులు వేల కోట్లకు ఎలా పెరిగాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.హైద్రాబాద్ నగరం నలు మూలల అభివృద్ధి సాధిస్తుంటే, మజ్లిస్ పార్టీ ప్రాతినిధ్యంవహిస్తున్న పాత బస్తిలోని ఏడు నియోజకవర్గాల్లో కనీస వసతులు లేక ప్రజలు దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. తమ ఆస్తుల కోసం రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో వస్తే ఆ ప్రభుత్వంతో జతకట్టడం మజ్లిస్ కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. దేశంలో తమకంటూ ఒక మేనిఫెస్టో లేని ఏకైక పార్టీ మజ్లిస్ పార్టీ యేనని ఏద్దేవా చేశారు.

## మృతుడి కుటుంబానికి ఏఎంసి మాజీ చైర్మన్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 18):మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన చాట్ల వెంకటయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాద పడుతూ మంగళవారం ఉదయం మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి స్థానికులతో కలిసి వెంకటయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట గ్రామస్థులు కంబాలపల్లి జంగయ్య, ఎర్రం పెద్దయ్య, నాగిల్ల మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 18) : రాష్ట్రంలో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందని తెలిపారు. బీసీల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యంఅవుతుందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలకు ఒరగబెట్టింది ఏమిలేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడం హర్షణీయమని అన్నారు. బిసి బిల్లు ఆమోదానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి మండలికి , ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# మనోహర్‌రెడ్డి సహకారంతో పల్లెలు అభివృద్ధి

- రుద్రారంలో రూ.9 లక్షల సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేసిన జిల్లా యువనాయకుడు మైపాల్‌రెడ్డి

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 18): తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో ఏడాదిలోపే గ్రామాలు, పల్లెలు అభివృద్ధి చెందుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పి. మైపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల రుద్రారం గ్రామంలో రూ.9 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో మంజురైన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు బుయ్యని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో పాటు మైపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు. మైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఏడాది కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలు, పల్లెలు రూపురేఖలు మారబోతున్నాయన్నారు. ఎమ్మెల్యే మాట ఇచ్చిన ప్రకారం గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అభివృద్ధిలో తాండూరు నియోజక వర్గం ముందుందని గుర్తు చేశారు. త్వరలో రుద్రాంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులు మంజురు కాబోతున్నాయన్నారు. రుద్రారంలో రూ.9లక్షలతో సీసీ రోడ్ల పనులు ప్రారంభంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం గ్రామాలల్లో అభివృద్ధి పనులు దశల వారిగ పనులు చేయడం జరుగుతుందన్నారు. అవసరం ఉన్న గ్రామాలకు ఎమ్మెల్యే మొదటి ప్రాదాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మాట ఇస్తే పనిచేసే నాయకుడు మన ఎమ్మెల్యే అని గుర్తు చేశారు. పెద్దేముల్ మండలానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వార పెద్ద ఎత్తున నిధులు మంజురయ్యాయని తెలియచేశారు. జిల్లాలోని వెనుక బడిన తాండూరు ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పల్లెల్లో ఉన్న సమస్యలను ఒక దాని వెంబడి ఒకటి తీర్చటం జరుగుతుందన్నారు. ప్రతి పల్లెను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రతి గ్రామంలో లక్షల రుపాయలతో సీసీ రోడ్లు పనులు ప్రారంభం అయ్యాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


పెద్దేముల్ మండల రుద్రారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేస్తున్న మైపాల్‌రెడ్డి

# యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని స్వదినియోగం చేసుకోవాలి

- బీసీ బిల్లులకు శాసనసభలో ఏకగ్రీవ ఆమోదం
- యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అగ్గనూర్ వీరేశం

యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 18): మండలం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగుల కొరకు చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని యాలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అగ్గనూర్ వీరేశం ముదిరాజ్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీసీ బిల్లులకు శాసనసభలో ఏకగ్రీవ ఆమోదం.. యువ వికాస్ పథకానికి అర్హులైన ప్రతి యువత ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ,వికలాంగులు నిరుద్యోగ యువత కోసం ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ పథకం ప్రారంభించారు. రాష్ట్రంలో 5 లక్షల మందికి రూ.6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనున్నారు. ఒక్కో లబ్దిదారుడికి రూ.4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో ఈ రుణాలు మంజూరు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



# విద్యార్థులు నిర్ధిష్టమైన లక్ష్యంతో చదవాలి

- మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

కొడంగల్, మార్చి 18 (మేజర్‌న్యూస్): విద్యార్థులు ఒక నిర్ధిష్టమైన లక్ష్యంతో చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చునని కొడంగల్ మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొడంగల్, రావుల్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుతూ పదో తరగతిలో మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, సయ్యద్ మునీర్, మురారి వశిష్ట, వెంకటయ్య, రాజేందర్, శ్రీకాంత్, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు అందిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

# ఓటర్ల జాబితా సవరణపై జిల్లా అడిషనల్ కలెక్టర్ సమీక్ష


రాజకీయ నాయకులతో సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్

కొడంగల్, మార్చి 18 (మేజర్ న్యూస్): కొడంగల్ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సవరణపై జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, పూర్తి స్థాయిలో ఆ ప్రాంతాన్ని విడిచి పెట్టి వెళ్లిన వారి పేర్ల తొలగింపుపై సమీక్షించారు. ఇది నిరంతర ప్రక్రియ అని ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా రాజకీయ పార్టీలు బూత్‌ల వారీగా బీఎల్‌ఏలను నియమించుకోవాలని సూచించారు. సమావేశంలో కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల, కొత్తపల్లి, గుండుమాల్, కోస్గి, మద్దూర్ మండలాల తహసీల్దార్‌లు, రెవెన్యూ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా


సీఎం సహాయ నిధి చెక్కు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, మార్చి 18 (మేజర్‌న్యూస్): పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం సీఎం సహాయ నిధి అందిస్తూ భరోసా ఇస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం బొంరాస్‌పేట్ మండలంలోని బాపల్లి తండాకు చెందిన మోతిబాయికి ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎం సహయ నిధి రూ.50వేలు చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోత్యానాయక్, కాంగ్రెస్ నాయకులు మహేందర్‌సింగ్, హన్మ్యానాయక్, దాస్యానాయక్, భీమ్లానాయక్, శివరామ్‌నాయక్, గంగ్యానాయక్, బాల్య నాయక్, శంకర్‌నాయక్, చత్రురాథోడ్, రుక్యానాయక్, జగన్నాథ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దేవేందర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన పరిగి మాజీ జడ్పీటీసీ చంద్రయ్య


దేవేందర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు చంద్రయ్య



పరిగి మేజర్ న్యూస్ (మార్చి 18): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోంమంత్రి టి.దేవేందర్ గౌడ్ జన్మదినం సందర్భంగా మంగళ వారం నగరంలోని ఆయన నివాసంలో పరిగి మండల మాజీ జడ్పీటీసీ చంద్రయ్య కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మార్పల్లి మాజీ సర్పంచ్ సుభాష్ యాదవ్ ఉన్నారు.

# ఘనంగా మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి జయంతి వేడుకలు


కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.

పరిగి మేజర్ న్యూస్ (మార్చి 18): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ కీర్తిశేషులు కొప్పుల హరీశ్వర్ రెడ్డి జన్మదినము సందర్భంగా ఆయన నివాసంలో చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసిన పరిగి మాజీ శాసన సభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ కీర్తి శేషులు కొప్పుల హరీశ్వర్ రెడ్డి సతీమణి గిరిజాదేవి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, మరియు కుటుంబ సభ్యులు వివిధ మండలాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


హరీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు

# సీజ్ చేసిన ఇసుక వేలం


సీజ్ చేసిన ఇసుకను వేలం వేస్తున్న ఆర్ఐ శిరీష

బొంరాస్‌పేట్, మార్చి 18 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలోని దుప్‌చర్ల గ్రామ శివారులో అక్రమంగా డంపు చేసిన ఇసుకను ఇటీవలే అధికారులు సీజ్ చేశారు. సీజ్ చేసిన 15 ట్రాక్టర్‌ల ఇసుకను మంగళవారం ఆర్ఐ శిరీష ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. దుప్‌చర్ల గ్రామానికి చెందిన పట్లోళ్ల శ్రీనివాస్‌రెడ్డి వేలంలో పాల్గొని రూ.28,500కు ఇసుకను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలిచిన ప్రగతిరెడ్డి ఇకలేరు

## మోహన్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 18 ): అమెరికాలో నివసిస్తూ ప్రగతిరెడ్డి పుట్టి పెరిగిన భారతీయ సంస్కృతిని మరవకుండా కరోనా కష్ట కాలంలో తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం నిరుపేద ప్రజలకు అండగా నిలిచిన ప్రగతిరెడ్డి మన మద్య ఇకలేరు అని గ్రామ ప్రజలు శోక సముద్రంలో మునిగిపోయారు. కొం దుర్గు మండల పరిధిలోని టేకులపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి వెలువర్తి మోహన్‌రెడ్డి మాజీ సర్పంచ్ పవిత్రాదేవి చిన్న కుమార్తె ప్రగతిరెడ్డి, మనుమడు అర్విన్ కుమార్తె అత్త సునిత ముగ్గురు అమెరికాలోని ఫ్లోరిడా ప్రాంతంలో కారు ప్రమాదంలో మృతి చెందారు. ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి హైదరాబాద్ కొత్తపేట లో ఉంటున్న మోహన్‌రెడ్డి స్వగృహానికి వెళ్ళి ముగ్గురు మృతి చెందడం బాదకరం అని విచారం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డిమాజీ ప్రజా ప్రతి నిధులు మోహన్‌రెడ్డి పవిత్రాదేవి కుటుంబాన్ని పరామర్శించారు. మోహన్‌రెడ్డి కుటుంబానికి బిఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. మహదేవ్‌పూర్ బిఆర్‌ఎస్ యువనేత రవీందర్‌రెడ్డి, రామకృష్ణ, చెన్నారెడ్డి, శ్రీశైలం, వెంకటేష్, రాములు,మోహన్‌రెడ్డి కుటంబాన్ని పరామర్శించారు.

# ఫోక్సో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా జి.ప్రభాకర్ రెడ్డి నియామకం

**- 18 సంవత్సరాల లోపు బాల బాలికల తరపున, మహిళలకు న్యాయం జరిగేటట్టు కేసులు వాదిస్తా - బాధితులకు, పోలీసులకు 24 గంటలు అందుబాటులో ఉంటా : జి.ప్రభాకర్ రెడ్డి - గత 2022 నుంచి నేటి వరకు 786 ఫోక్సో కేసులు నమోదు**





మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 18) : మేడ్చల్ పట్టణంలో గత మూడు సంవత్సరాల క్రితం ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ ట్రయల్ కోర్టు, డిస్పోజల్ ఆఫ్ రేప్, ఫోక్సో యాక్ట్ కోర్టు నిర్మాణం కోసం జస్టిస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కానీ ఫోక్సో కోర్టు జడ్జిని ఇప్పటివరకు నియమించలేదు. గత 2022 నుంచి నేటి వరకు 786 ఫోక్సో కేసులు నమోదు కాగా బాధితులకు డేట్స్ ఇస్తున్నారు. ప్రస్తుతం ఫోక్సో కోర్టుకు జడ్జిని అతి త్వరలో నియమించుకుంటామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉంటే సీనియర్ న్యాయవాది అయిన జి.ప్రభాకర్ రెడ్డిని ఫోక్సో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఈ నెల 15న డైరెక్టర్ సుబ్బారెడ్డి వద్ద నియామక పత్రం అందుకుని 17న (సోమవారం) డిప్యూటీ డైరెక్టర్ మంజులా దేవికి రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా ఫోక్సో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన జి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాల బాలికల తరపున న్యాయం జరిగేటట్టు కేసులు వాదిస్తానని, మహిళలపై అత్యాచారాలు జరిగిన, అత్యాచార యత్నాలు జరిగిన బాధితులకు, పోలీసులకు 24 గంటలు అందుబాటులో ఉంటానన్నారు. అనంతరం పోక్సో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన ప్రభాకర్ రెడ్డిని న్యాయవాదులు బి.జైపాల్ రెడ్డి, టి.వెంకటేశం, సి.కృష్ణ గౌడ్, అగ్నిహోత్రా రెడ్డి, చంద్రశేఖర్, రజిత యాదవ్, జి.నరేందర్ రెడ్డి, పవన్ కుమార్, ప్రియాంక తదితరులు శాలువా కప్పి సన్మానించారు.

# చేగూర్ సింగిల్‌విండో ద్వారా రైతుకు రూ. 30లక్షల రుణం మంజూరు

## రైతుకు చెక్కును అందజేసిన సింగిల్‌విండో చైర్మన్ గొర్లపల్లి అశోక్

నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 18): నందిగామ మండలం చేగూర్ సింగిల్‌విండో ద్వారా పాడిరైతుకు 30లక్షల రూపాయల రుణాన్ని మంజూరుచేయడం జరిగిందని సింగిల్‌విండో చైర్మన్ గొర్లపల్లి అశోక్ తెలిపారు. సింగిల్‌విండో సేవలను రైతులు, పాడిరైతులంతా సద్వినీయోగం చేసుకోవాలని ఆయన కోరారు. నందిగామ మండలం మోత్కులగూడ గ్రామానికి చెందిన రైతు జట్ట హనుమయ్యకు డైరీ ఏర్పాటుకు సంబంధించి చేగూర్ సింగిల్‌విండో ద్వారా 30లక్షల రూపాయలను మంజూరుచేసినట్లు తెలిపారు. అదే విధంగా చిన్న, సన్నకారు రైతులందరికి తమ పిఏసిఎస్ ద్వారా స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను మంజూరుచేస్తూ రైతులందరికి అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు పాడిరైతు హనుమయ్యకు మంజూరుచేసిన 30లక్షల రూపాయల చెక్కును మంగళవారం చైర్మన్ గొర్లపల్లి అశోక్ సి.ఈఓ వెంకటయ్యతో కలిసి అందజేశారు.



# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కృషితో వికారాబాద్ ఆర్టీసీ డిపోకు నూతనంగా 16 బస్సులు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 18)ః తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ కృషితో వికారాబాద్ బస్ డిపోకు నూతనంగా 16 బస్ ల కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆర్టీసీ బస్సులలో రద్దీ పెరిగిన నేపధ్యంలో వికారాబాద్ బస్ డిపోకు మరిన్ని కొత్త బస్సులను కేటాయించాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ని కోరడంతో ఆయన 16 బస్సులను కేటాయించాలని కోరడంతో వెంటనే మంత్రి స్పందించి 16 కొత్త బస్సులను మంజూరు చేశారు. ఈ నూతన బస్సుల రాకతో వికారాబాద్ నియోజకవర్గం పరిధిలో ప్రయాణికులకు ప్రయాణం సులభమవుతుందని . కొత్త బస్సులను మంజూరు చేసిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# తొమ్మిది గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలి

**మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితారెడ్డి వినతిపత్రం అందించిన అఖిలపక్షం నాయకులు**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 18): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న ఫ్యూచర్ సిటీలో తొమ్మిది గ్రామాలను కలపాలని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి అఖిలపక్షం నాయకులు వినతిపత్రం అందించారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని నేదునూరు, బాచుపల్లి, జైత్వారం, పులిమామిడి,ధన్నారం,చిప్పలపల్లి, మురళీనగర్ పెద్దమ్మతండ, దావూద్‌గూడ తండా గ్రామాల నుండి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసారు. తొమ్మిది గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలి లేనిచో కందుకూరు మండలంలోనే ఉంచాలని కోరారు. ఎమ్మెల్యే స్పదించి అసెంబ్లీ సమావేశాలలో 9 గ్రామాలను విలీనంపై సభ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలిలో చారిత్రాత్మక మైన బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం

★ మంత్రులకు స్వీట్స్ పంచిన ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 18)ః శాసన మండలిలో చరిత్రత్మ కమైన బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్ సి, వర్గీకరణ బిల్లు ఆమోదం తో మంచి పరిణామం అని రాష్ట్ర ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు శాసన మండలిలో ఈ రెండు బిల్లు లు ఆమోదం కావడం తో సోమవారం నాడు పట్నం మహేందర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర మంత్రులైన పొన్నం ప్రభాకర్, దామోదరాం రాజానర్సిమ, తో పాటు పలువురికి స్వీట్స్ తినిపించారు సంబరాల్లో ఎమ్మెల్సి లు మహేష్ కుమార్ గౌడ్, బాలుమూరి వెంకట్, ప్రభాకర్ లు ఉన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెత్రుత్వంలో దేశం లోనే తొలి సరిగా బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్ సి వర్గీకరణ బిల్లు కు ఆమోదం తెలిపారు అని చీఫ్ విఫ్పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# రంగారెడ్డి జిల్లా బీజేపీ గ్రామీణ అధ్యక్షునిగా రాజ్‌భూపాల్ గౌడ్

**▶▶ బీసీ సామాజిక వర్గానికి జిల్లా అధ్యక్షులుగా నియమించడం హర్షణీయం రాజ్‌భూపాల్ ▶▶ బీజేపీ బలోపేతానికి అన్ని సామాజిక వర్గాలను కలుపుకుని పయనిస్తాం**

**▶▶ పనిచేసే కార్యకర్తలకు బీజేపీలో గుర్తింపు తప్పకుండా వుంటుంది ▶▶ తెలంగాణలో ప్రభుత్వమే లక్ష్యంగా బీజేపీ పని చేస్తుంది రాజ్‌భూపాల్ గౌడ్**



శంషాబాద్ మేజర్ న్యూస్ (మార్చ్ 18) : భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా గ్రామీణ అధ్యక్షుడిగా శంషాబాద్ మండలం పాల్మాకుల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ప్రస్తుత బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీసీ బిడ్డ పంతంగి రాజ్భూపాల్ గౌడ్ ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ నాపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా గ్రామీణ పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు పార్టీకి, పార్టీ పెద్దలకు, బీజేపీ నాయకులకు, నాఎదుగుదలకు వెన్నంటి నడిపిన బీజేపీ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాల స్ధాయి 1986 నుండి ఎర్ఎస్ఎస్ బాల్య స్వయంసేవక్ గా మొదలుకొని విధ్యార్ధి దశలో ఏబీవీపీ కార్యకర్తగా పయనిస్తూ వివిద దశలుగా నాయెక్క రాజకీయ ప్రజా ప్రస్థానం ఒక ఎత్తు పల్లాల పయనం ఇలా కొనసాగుతుందన్నారు. బీజేపీ పార్టీ కార్యకర్తలు పదవి కోసం పాకులాడాల్సిన ప్రసక్తే వుండదు పార్టీ ఆదేశాలను తూచాతప్పకుండ పాటిస్తు పార్టీ కొసమే నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలను గుర్తించి సముచిత స్థానం కల్పించి ప్రోత్సహిస్తుందనడాకి నేను ఒక నిదర్శనం అన్నారు.

నా వ్యక్తిగత మరియు రాజకీయ ప్రస్థానం ఇలా కొనసాగుతోంది.....

పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ గ్రామం పాలమాకుల, శంషాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా పుట్టిన తేదీ నవంబర్ 30 1970లో విద్యార్థి దశలోనే ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్,సంఘ కుటుంబం, ప్రథమవర్ష 1986లో మొదట మొదలైన నా జకీయ జీవితం భారతీయ జనసంఘ్ నుంచి బీజేపీ కార్యకర్తగా నా ప్రస్థానం ఇలా కొనసాగుతోంది. 1995 బీజేపీ పాల్మాకుల్ గ్రామ అధ్యక్షుడు


1997 శంషాబాద్ మండల యువమోర్చా అధ్యక్షుడు

2000 రంగారెడ్డి జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు

2003 శంషాబాద్ మండలం బీజేపీ అధ్యక్షుడు

2007 జిల్లా యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు

2015 యువమోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు



2024 బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతున్న నాకు నేడు జిల్లా గ్రామీణ అధ్యక్షుడుగా నియమించడం సంతోషంగా ఉందన్నారు.

రాజకీయంగా నేను నాకుటుంభ సభ్యులకు ప్రజా ఆమోదంతో చేపట్టిన పదవులు...

బి1996 లో అమ్మ సర్పంచ్ నేను వార్డు సభ్యునిగా

బి1996 నుండి వరుసగా పాలమాకుల గ్రామం నుండి 5 సార్లు సర్పంచ్ గా పార్టీ విజయం, 3 సార్లు మా కుటుంబ సభ్యులు పని చేశాం.

బి4 సార్లు ఎంపీటీసీగా బీజేపీ పార్టీ విజయ కేతనం ఎగురవేశారు. ఒకసారి మా కుటుంబ సభ్యులు పనిచేయడం జరిగింది.

ప్రస్తుతం నా శ్రీమతి సుష్మ రాజ్భూపాల్ గౌడ్ పాలమాకుల గ్రామానికి సర్పంచ్ గా కొనసాగి పదవీ కాలం పూర్తి అయినదన్నారు.

బి2006 శంషాబాద్ జడ్పీటీసీగా మా అమ్మ గారిని పోటీ చేయించి ఆనాడు బీజేపీ పార్టీ సొంతగ 10000 ఓట్లు తీసుకు రావడంతో పార్టీ బలోపేతానికి కృషి చేశామన్నారు. నాడు స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందాల్సి వచ్చిందన్నారు. శంషాబాద్ మండలంలో 6 బీజేపీ ఎంపీటీసీలతో వైస్ ఎంపీపీగా పనిచేసి శంషాబాద్ ప్రజలకు సేవలందించామన్నారు.

బి 2009 రాజేంద్రనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికలలో పోటీచేసి నాడున్న క్లిష్టమైన పరిస్థితిలో కూడా 17864 ఓట్లు సాధించి బీజేపీ పార్టీని ఒక స్థాయిలో నిలిపి చూపించామన్నారు. బి2014 ఎన్నికలలో శంషాబాద్ జడ్పీటీసీ బీజేపీ అభ్యర్థిగా మరలా పోటీచేసి 14000 ఓట్లు సాధించి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందామన్నారు. నాటి నుంచి నేటి వరకు నిరంతరం అందుబాటులో ఉండి బీజేపీ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తు అటు పార్టీకీ ఇటు ప్రజలకు సేవలందింస్తున్నామన్నారు. అంచలంచలుగా ఎదుగుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నన్ను గురించి సముచిత స్థానం కల్పించిన బీజేపీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. నా పై విశ్వాసం ఉంచి ఒక అవకాశం ఇస్తే పార్టీ ని జిల్లాలో బలోపేతం చేసి , స్థానిక ఎన్నికల్లో మంచిఫలితాల కోసం ప్రయత్నం చేస్తానన్నారు. మూడు దశాబ్దాల అనుభవంతో పార్టీని అన్ని సామాజిక వర్గాలను కలుపుకుని పార్టీ బలోపేతానికి కృషిచేస్తు విస్తరిస్తానన్నారు. అందరినీ కలుపుకొని అన్ని వివిధ క్షేత్రాలను సమన్వయం చేసుకుంటూ జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా పయనిస్తాననీ... ఈ సందర్భంగా పంతంగి రాజ్భూపాల్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా పాలమాకుల మాజీ ఉపసర్పంచ్ బీజేపీ నాయకులు మాట్లాడుతూ... అంచలంచలుగా ఎదుగుతూ బీజేపీ పార్టీ అభివృద్ధికి శంషాబాద్ ప్రజల శ్రేయస్సుకు నిరంతరం పాటుపడిన మా మామను గుర్తించి రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్ష పదవిని కట్టబెట్టిన బీజేపీ పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కీసరలో ఘనంగా కురు మారియమ్మ బోనాలు...



కీసర, మేజర్ న్యూస్,(మార్చి ,18): తమిళుల ఆరాధ్య దైవమైన కురు మారియమ్మ అమ్మవారి బోనాల పండుగను కీసర మండల కేంద్రంలో తమిళ కుటుంబీకులు వైభవోపేతంగా నిర్వ హించారు. కీసరగుట్ట రోడ్డులో వెలసిన అమ్మవారి దేవాలయం వద్ద మూడు రోజులుగా జరుగుతున్న ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. సోమవారం రాత్రి నూర్ మొహమ్మద్ చెరువు నుండి అమ్మవారి ఘట్టం 108 కళాశాలతో అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా రావడం జరిగింది. అనంతరం పంచామృత అభిషేకలతో అమ్మవారికి అభిషేకం చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. అన్నదాత ఆర్ సి ఎం ప్రకాష్ వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదానం నిర్వహించడం జరిగింది. కీసర గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ నారాయణ శర్మ, మాజీ ఎంపిటిసి రమేష్ గుప్తా, జంగయ్య యాదవ్, సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్ నాయక వెంకటేష్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు రామెడీ విజయ్ రెడ్డి, బిజెపి నాయకులు నల్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.





## తాత్త్వికత భూమికగా 'మంటలస్నానం'రాసిన మౌనశ్రీ...!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ప్రముఖ కవి , టెలివిజన్ ,సినిమా గీత రచయిత మౌనశ్రీ మల్లిక్ రచించిన 'మంటల స్నానం'కవితాసంపుటిని రవీంద్రభారతిలో ఆవిష్కరించారు. సినీగీత రచయిత సుద్దాల అశోక్‌తేజా, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ఆచార్య ఎన్‌గోపీ(ఆవిష్కర్తత)పాల్గొన్నారు. సినిమారంగంలో మౌనశ్రీప్రస్థానం గొప్పగా కొనసాగుతుందని సుద్దాల అభినందించారు.మౌనశ్రీకవిత్వంలో తాత్వికత తొంగి చూస్తుందని డా.ఎన్.గోపీ పేర్కొన్నారు.కవి చిరునవ్వే మనల్ని మంత్రముగ్ధుల్ని చేస్తుందని అన్నారు.కవయిత్రి నెల్లుట్ల రమాదేవి మాట్లాడుతూ మానవీయకోణంలో మానవజీవన చిత్రణను కవి అద్భుతంగా ఆవిష్కరించారు. కవితావిమర్శకుడు దాస్యం సేనాధిపతి మౌనశ్రీ కవిత్వం, వ్యక్తిత్వం గొప్పదన్నారు.

# కీసరలో వీధిలైట్లు, మంచినీటి సరఫరా సక్రమంగా చేయాలని కమిషనర్‌కు వినతి



కీసర, మేజర్ న్యూస్,మార్చి 18: దమ్మాయి గూడ వార్డు కార్యాలయము కీసర గ్రామ పరిధిలోని ప్రధాన చౌరస్తాలో, వివిధ కాలనీలో విధి దీపాలు, మంచి నిటి సరపరా సక్రమంగా చేయాలని దమగడ మున్సిపల్ కమిషనర్ నాగమణికి కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ... త్వరలోనే వీధి దీపాలు, మంచింటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పార్కిన్సన్స్...

**- కారణాలు లక్షణాలు-చికిత్స విధానాలు నివారణ చర్యలు,**

**- యశోద హాస్పిటల్స్ డాక్టర్, రాజశేఖర్ రెడ్డి.జి**

**- (ఎండి)డి ఎం(న్యూరాలజీ) కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్**

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): శరీరంలో మెదడు చాలా కీలకం, మెదడులో ఏ చిన్న సమస్య వచ్చినా తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదురువుతాయి. అయితే మన మెదడు వయసు పెరిగే కొద్దీ దెబ్బతింటుంది. దీనివల్ల జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం తగ్గుతుంది. ఇలాంటి సమస్యలే పార్కిన్సన్స్ వ్యాధులకు దారితీస్తాయి. పార్కిన్సన్ అనేది మెదడుకు సంబంధించిన డిజార్డర్. మెదడులో ఏదైతే డొపమైన్ అనే మనిషిని నడిపేందుకు సహాయం చేసే హార్మోన్ మోతాదు తక్కువ కావడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. అని యశోద హాస్పిటల్స్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జి తెలిపారు.ముఖ్యంగా డొపమైన్, ఎపినెఫ్రిన్ వంటి హార్మోన్లు నాడీ కణాల మధ్య సమాచారం ప్రసారం కావటానికి తోడ్పడతాయి. సామాన్యంగా ఈ సమస్య పెద్దవయస్సు (50–60 ఏళ్లు) గల వారిలో వస్తుంది. పార్కిన్సన్స్ సమస్య స్త్రీల కంటే పురుషుల్లో ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. కుటుంబంలో ఎవరైనా పార్కిన్సన్స్ బాధితులుంటే వంశపారంపరంగా ఇతరులకు కూడా చిన్న వయసులోనే ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది.

పార్కిన్సన్స్ వ్యాధికి గల కారణాలు..ఒత్తిడితో కూడిన జీవనశైలి, వయస్సు పై బడటం ,వంశపారంపర్యం, మెదడుకు దెబ్బ తగలడం, మెదడు ఇన్‌ఫెక్షన్లకు గురికావడం, ప్రమాదవశాత్తు తలకు గాయాలు కావడం, రోడ్డు ట్రాఫిక్ ప్రమాదాలకు గురై మెదడుకు రక్త ప్రవాహం తగ్గడం, అల్కహాల్ వంటి ఇతర దురలవాట్ల వల్ల కూడా పార్కిన్సన్స్ వ్యాధి రావొచ్చు.

పార్కిన్సన్స్ యొక్క లక్షణాలు: వణుకు,మాట తడబడడం, మనిషి నడక తగ్గిపోవడం,మనిషి వంగి నెమ్మదిగా నడవడం,ఒక వైపు చేయి వణకడం, తినడం కష్టమవ్వడం, మింగడంలో ఇబ్బంది,వాసన కోల్పోవడం,కదలికలు నెమ్మదించడం, కండరాలు బిగుసుకోవడం, ఒకరి సహాయంతో నడవడం, కొన్ని సార్లు చేయి, కాళ్లు కూడా స్టిఫ్ అయిపోయి నడవడం కష్టం అవుతుంది. మూత్ర సంబంధమైన సమస్యలు ,మలబద్ధకం రక్తపోటులో హెచ్చుతగ్గులతో పాటుగా ఏమీ చేయలేకపోతున్నామనే నిస్పృహ తో డిప్రెషన్, నిద్రలేమి వంటి సమస్యలు సైతం వచ్చే అవకాశం ఉంటుంది.పార్కిన్సన్స్ వ్యాధి నిర్ధారణ : పేషంట్ గత చరిత్ర, 18 ఎఫ్ ఫ్లురోడోపా, పిఈటి టెస్ట్,శారీరక పరీక్షలు చేసిన తరువాత ఈ వ్యాధిని నిర్ధారించడం జరుగుతుంది. ఇమేజింగ్ సిటీ, ఎంఆర్ఐ, టెస్ట్ లని ఉపయోగించి కుడా మెదడు లో ఏమైనా గడ్డలు ఉన్నాయా, సాధారణ ఒత్తిడి హైడ్రోసెఫాలస్ లేదా వాస్కులర్ పార్కిన్సోనిజం వంటి మెదడు సంబంధ సమస్యలను ముందుగా గుర్తించడం వల్ల కూడా ఈ సమస్యను నిర్ధారించవచ్చు. పార్కిన్సన్స్ చికిత్స విధానం: పార్కిన్సన్ వ్యాధి ని ప్రథమ దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే జీవితం జీవన నాణ్యత మెరుగుపరుచుకుని ఎలాంటి ప్రమాదం లేకుండా నివారించుకోవచ్చు. పార్కిన్సన్స్ సమస్యకు మందుల ద్వారా చికిత్స, సర్జరీ అనే ఎంపికలు ఉంటాయి. ముఖ్యంగా మెదడులో డొపమైన్ అనే రసాయనం తగ్గడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. కావున దీనికి సంబంధించిన మందులను టాబ్లెట్‌ల రూపంలో బయట నుంచి తీసుకోవడం వల్ల నడక కొద్ది వరకు మెరుగుపడే అవకాశం ఉంటుంది. పార్కిన్సన్స్ సమస్యకు సర్జరీ ఎంపిక కూడా సరైనదిగా చెప్పవచ్చు. ఇందులో మెదడు లో ఎలక్ట్రోలైట్ ఇంప్లాట్ చేయడం వల్ల డొపమైన్ రసాయనం తయారవుతుంది.దాని వల్ల మందుల అవసరం లేకుండానే వ్యాధి తీవ్రత తగ్గించుకునే అవకాశం ఉంటుంది. మెదడుకు ప్రేరణ కలిగించడం కూడా పార్కిన్సన్స్ కు సరికొత్త చికిత్స విధానాల్లో ఒకటి. పేస్ మేకర్ లాంటి పరికరం శరీరానికి అమర్చడం వల్ల మెదడు ప్రేరణ పొందుతుంది. పార్కిన్సన్ వ్యాధికి గురైన పేషంట్ లకు ఈ చికిత్స విధానం వల్ల మంచి ప్రయోజనం చేకూరుతుంది

సూర్య
బుధవారం
19 మార్చి 2025

# మహేశ్వరంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్‌సిటీలో కలపాలి

★ అఖిల పక్ష సమావేశంలో తీర్మానం ★జెఏసి ఛైర్మన్‌గా రఘుపతి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి18): మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని అఖిల పక్షం నాయకులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఒత్తుల రఘుపతి ఆధ్వర్యంలో అఖిల పక్షం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహేశ్వరం మహానగరమని చెప్పి ఈ రోజు మహేశ్వరం లేకుండానే ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమాంజసమని అన్నారు.హైదరాబాద్‌కు కూతపెట్టు దూరంలో ఉన్న మహేశ్వరాని కాదని దూరంగా ఉన్న గ్రామాలను ఫ్యూచర్ సిటీలో వీలినం చేస్తున్నారని మహేశ్వరాన్ని ఎందుకు కలపడంలేదని,ఫ్యూచర్ సిటీలో కలిపే వరకు పోరాటం అగదని అన్నారు. మహేశ్వరం అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు కలసి పోరాడుదామని పేర్కొన్నారు. మహేశ్వరం నుండి కొన్ని ప్రభుత్వ కార్యాయలలు తరలివెళ్ళయని , ఇంక ముందు వెళ్ళకుండా పోరాడుద్దామని అన్నారు.అనంతరం జెఏసి కమిటీని ఏర్పాటు చేశారు.జెఏసి ఛైర్మన్‌గా ఒత్తుల రఘుపతి, గౌరవ అధ్యక్షులుగా కర్నాటి మనోహర్, వట్టేల మల్లేష్ యాదవ్, దత్తు నాయక్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకీ ఈశ్వర్, టి యాధిష్,పోతర్ల సుదర్శన్ యాదవ్, అయిళ్ల యాదయ్యగౌడ్, యాదగిరిగౌడ్,ఎ రవికుమార్,ఆంధ్యానాయక్,కంది రమేష్ , సాంబయ్య యాదవ్,నర్సింహ్మాయాదవ్,కృష్ణా నాయక్,శ్రావణ్,కర్నాటి చంద్రకాంత్ , పాండు నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు పోరాడుతాం : ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ





షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 18 ) : షాబాద్ మండల కేంద్రం లో ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 లతో పాటు అన్ని రకాల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ మరియు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నిరసన దీక్షలను ప్రారంభించడం జరిగింది. ఈ దీక్షలను ముఖ్య అతిథులు మద్దిలేటి మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, అక్కమ్మొళ్ల జంగయ్య అని ఎమ్మార్పీఎస్ షాబాద్ మండల అధ్యక్షులు, ముక్కు విశ్వం ఎమ్మార్పీఎస్ మాజీ షాబాద్ మండల అధ్యక్షులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్కి ప్రవీణ్ ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి, అక్కమ్మొళ్ల ఆంజనేయులు తాళ్లపల్లి అంబేద్కర్ సంగం అధ్యక్షులు, పుంటికూర వెంకటయ్య ఏట్ల ఎర్రవల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు, ఎలికట్ట రాములు రేగడి దోస్వాడ మాజీ సర్పంచ్, ఎమ్మార్పీఎస్సీనియర్ నాయకులు ఆశీగారి బాలరాజ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పులిగారి సతీష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆవుల జంగయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పుంటికూర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ పాలకవర్గంలో అసలైన కాంగ్రెస్ నాయకులకు తీరని అన్యాయం : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 18) శంకర్పల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గంలో అసలైన కాంగ్రెస్ నాయకులకు తీరని అన్యాయం జరిగిందని శంకరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున శంకర్పల్లిలోని ఆయన సమావేశంలో మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో తాను కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో కష్టపడ్డానని, మొదట తన భార్యకు చైర్ పర్సన్ పదవి ప్రకటించి, తర్వాత వేరే వారికి ఇవ్వడం ఎంతవరకు సమంజసమని అన్నారు. తాను తన సొంత గ్రామమైన కొండాకల్ గిరిజన రైతుల కోసం పోరాటం చేసినందుకే తన భార్యకు పదవి ఇవ్వలేదని, రైతుల కోసం పోరాటం చేయడం తప్ప అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రవీందర్ రెడ్డి, ప్రశాంత్, సుశీల, యాదిరెడ్డి, కిషన్ నాయక్, నాయకులు అనిల్, బలవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ టౌన్ కాంగ్రెస్ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుగా మంచాల రమేష్



శంషాబాద్ మేజర్ న్యూస్ (మార్చ్ 18) : శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులుగా మంచాల రమేష్ ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ గుర్తించి నాకు ఈ భాధ్యతను ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ.... శంషాబాద్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా మంచాల రమేష్ అన్నారు.

## జిల్లేడు గ్రామములో మృతుని కుటుంబానికి బేక్కం శేశీ దార్. బెక్కము గిరి ఆర్థిక సహాయం..



జిల్లేడు– చౌదరి గూడెం. మేజర్ న్యూస్:( మార్చి.18):. మండల పరిధిలోని జిల్లేడు గ్రామములో పమెన బుచ్చయ్య దహన సంస్కార ము కొరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బెక్కేం శేశీదర్. బేక్కం గిరిధర్ గోపాల్ లు. మంగళ వారం నాడు దహన సంస్కార కర్చులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ లిటము ఏళ్ళేశ్వర్. మనసుల సత్యాయా. ఏ. బాలయ్య. జంగయ్య. రాములు తది తరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ 6 తరగతి ప్రవేశాల దరఖాస్తుకు రేపటి వరకు గడువు పొడగింపు

★ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ విష్ణుప్రియ ★ప్రవేశాలకు పరీక్ష ఏప్రిల్ 27 కు వాయిదా




కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 18): గ్రామీణ ప్రాంతాలలోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో కార్పోరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్న తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6 వ తరగతి ప్రవేశాల దరఖాస్తు చేయడానికి రేపటికి వరకు గడువును పొడగించారని ప్రిన్సిపల్ విష్ణుప్రియ మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. తొలుత ఏప్రిల్ 13న పరీక్షను నిర్వహిస్తామని ప్రకటించి, ఇటీవల 20కు మార్చారని, ఈస్టర్ పండుగ నేపథ్యంలో 27 వాయిదావేసినట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఇంక దరాఖాస్తు చేసుకోనివారు ఉంటే రేపటిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## సుల్తానపల్లి గ్రామ విధ్యార్ధులకు ఆటో సౌకర్యం కల్పిస్తాం : ఎల్గని ప్రభాకర్ గౌడ్



శంషాబాద్ మేజర్ న్యూస్ (మార్చ్ 18) : సుల్తాన్ పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ దండు ఇస్తారి ఆధ్వర్యంలో ఎల్గనీ ప్రభాకర్ గౌడ్ సుల్తాన్ పల్లి గ్రామంలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్ లు, కంపాస్ బాక్స్ సెట్, మరియు పెన్స్ పంపిణి చేశారు. పరీక్ష కేంద్రానికి వెళ్ళిరావడానికి ఇబ్బంది లేకుండా ఆటో సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకొని మీ తల్లిదండ్రులకు, మన గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని ఎల్గని ప్రభాకర్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, శివ గౌడ్ , భీష్మ గౌడ్ , సాయి విద్యార్థులు తదిరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెం లో ఆటో బోల్తా..



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి.18): మండల కేంద్రము లోని ఎల్లముచేరువు దగ్గర మంగళ వారం నాడు మధ్యాహ్నం సమయములో చౌడపుర్ నుండి హైదరాబాద్ వేళు ళ తున్న ఆటో నెంబర్ టీ ఎస్ 15 యు డి 8451 నెంబరు గల ఆటోలో ఐదు మంది ప్రయాణం చేస్తున్నారు. చౌదరి గూడెం లో నీ ఎల్ల ము చెరువు దగ్గరకు రాగానే ఆటో డ్రైవర్ కు ఫిట్స్ సడెన్ గా రావటము తో అదుపు తప్పి పల్టి కొట్టిందని ఎస్ ఐ విజయ్ తెలిపారు. ఈ ఆటో హై దరాబద్ లోని ఉప్పు గూడ కు చెందిన ఆటో అని ఎస్ ఐ తెలిపారు.

## రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని డీసీపీ సునీత రెడ్డి, ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 18):రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంతంగా జరుపుకోవాలని మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి సూచించారు. ఈ మేరకు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి షాహిన్ నగర్ లో డిసిపి సునీత రెడ్డి, ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి, బాలాపూర్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తో కలిసి షాహినగర్ లో పర్యటించి, ముస్లిం సోదరులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రంజాన్ పండుగ సమయంలో ప్రజల భద్రత యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. శాంతి భద్రతలకు ఆటంకాలు కలగకుండా శ్రీశైలం హైవే పై ప్రత్యేక పెట్రోలింగ్ బృందాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వీడియోలను, ఎలాంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని, అలాంటి వాటికి సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనుమానస్పద కార్యకలాపాలు, లేదా ప్రజా భద్రతకు ముప్పు కలిగించే వాటిపట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. ప్రజలకు ఏదైనా సమస్యలు ఉంటే, తక్షణ సహాయం కోసం రాచకొండ పోలీసులను సంప్రదించాలని, లేదా డయల్ 100 కు ఫోన్ చేయాలని సూచించారు. శాంతి భద్రతల పట్ల అధికారులు తమ నిబద్ధతను పాటిస్తున్నారని, ప్రజలందరు సురక్షితంగా ఉండి, సామరస్యంతో పండుగను, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.